## కేసీఆర్ రాకకై ముస్తాబవుతున్న సభ ప్రాంగణం



3


# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

గురువారం | 23 | నవంబర్ | 2023 | పేజీలు : 7




# విశ్వనగరంగా హైదరాబాద్

3

- సరూర్‌నగర్‌లో సబితా ఇంద్రారెడ్డి రోడ్ షో
- సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్‌లో ప్రారంభమైన రోడ్ షో
- మున్సిపల్ ఆఫీస్, చౌడి ,ఇంద్రాహిల్స్, భగత్ సింగ్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేస్ 2లలో ప్రచారం



## బువ్వ పెట్టే బీఆర్ఎస్‌కి ఓటు వేస్తారా.. కాటేసే కాంగ్రెస్‌కి ఓటు వేస్తారా...!



బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మంచాల మండలంలోని వేంకటేశ్వర తాండ, దాద్ పల్లి, చీదేడు, రంగాపుర్ మరియు ఎల్లమ్మతాండ గ్రామాలలో రోడ్ షో నిర్వహించి ప్రసంగించిన భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సేవకుడని, అత్యధిక పించన్లు ఇచ్చి వృద్ధులను ఆదుకుంటున్నారని, రైతు బంధు తో రైతులకు సహాయ పడుతున్నారని, దళిత బంధు ద్వారా దళితుల కుటుంబాలను ఆదుకుంటున్నారని, ఇలా చెప్పుకుంటే అన్ని వర్గాలకు అండగా నిలబడుతున్నారని గత ప్రభుత్వాలకు అవకాశమిచ్చినా ఏమి చెయ్యలేరని విఫలమయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై రంగాపూర్ నివాసులు మంచాల మండల సీనియర్ నాయకులు కుకుడాల మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి, కిరణ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి తదితరులు మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామాల్లో ఉన్న భూ సమస్యలపై మంచిరెడ్డి ప్రసంగించారు.

## ఆ మూడు పార్టీలకు ఓట్లు వేస్తే.. మూసీ నదిలో వేసినట్లే



- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ .. వర్గాల మద్దతుతో గెలుపు ఖాయం
- రాయబండి పాండురంగం

2

## కారును గెలిపిద్దాం.. నగరాన్ని కాపాడుకుందాం



2

## బీజేపీ ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టో విడుదల



- ప్రజాకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మ్యానిఫెస్టో మాత్రమే
- కోర్టు కేసులు, తప్పుడు జీవోల సాకుతో హామీలను నెరవేర్చని వారికి తగిన బుద్ధి చెప్పాలి
- హయత్‌నగర్‌లో ఆడిటోరియం ఏర్పాటుకు కృషి

2

## కారును గెలిపిద్దాం.. నగరాన్ని కాపాడుకుందాం

- మీ ఆశీర్వదాలే భారాస పార్టీని గెలిపిస్తాయి
- కులవృత్తులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌ది
- రాష్ట్రంలో కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం
- వేలాది కోట్లతో అభివృద్ధి... ఆదర్శంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గం
- రాజకీయ భవిష్యత్తు కోసం ఎల్.బి.నగర్ నియోజకవర్గం పునర్నివాస కేంద్రం కాకూడదు
- కారు గుర్తుకు ఓటు వేసి,మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించండి
- ఎల్‌బి నగర్ భారాస పార్టీ అభ్యర్థి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్‌బినగర్, నవంబర్ 22 (మనం న్యూస్) :** బి.ఎన్.రెడ్డి. నగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో డివిజన్ పరిధిలోని పలు కాలనీ, అధ్యక్ష కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మాకు 118 జీ.ఓ.తీసుకొచ్చి మా జీవితాల్లో వెలుగులు నింపడం జరిగింది అని తెలిపారు. మేము జీవితాంతం వారికి రుణపడి ఉంటాము అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో వేలాది కోట్లతో ఎల్.బి.నగర్ నందు అభివృద్ధి చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగింది అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్ళలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం వేలాది కోట్లతో ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు.కళ్యాణలక్ష్మి,షాధి ముబారక్ పథకాల ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాల్లో జరిగిన వివాహాలకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యధావిధిగా కొనసాగించే అవకాశం కల్లించాలని కోరారు.అలాగే ఇట్టి 118 జీ.ఓ.ఒక ఘణవిజయం అని తెలిపారు.ఇట్టి 118 జీ.ఓ.వల్ల దాదాపు 38 కాలనీవాసుల సమస్య పరిష్కారం కావడం జరిగింది అని తెలిపారు.రిజిస్ట్రేషన్ సమస్యలు పరిష్కారం చేస్తానని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది.అందుకోసం అధికార పార్టీలోకి వెళ్లడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఎన్నో ఆరోపణలు,విమర్శలు వచ్చిన పట్టించుకోకుండా మూడేళ్లు కష్టపడిన ప్రయత్నం కొలిక్కి రాకపోవడంతో రాజీనామాకు సిద్ధపడ్డా.ఆ సమయంలో బాధిత కాలనీ ప్రతినిధులు వచ్చి నాకు అండగా నిలిచారు.నా వెంట ఉంటామని భరోసా ఇవ్వడంతో కసరత్తు చేస్తు వచ్చాము.చివరకు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు. అప్పటి ప్రిన్సిపాల్ సెక్రటరీతో పలుమార్లు చర్చించి గజానికి 250 రూపాయలు చెల్లించే విధంగా జీ.ఓ.తీసుకొని రావడం జరిగింది అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగింది అని అన్నారు.ఇంక కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. వాటిని కూడా ప్రణాళిక బద్దంగా పరిష్కారం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇట్టి నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.దానికి మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కోరారు. అలాగే ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల వారికి ఏ గల్లీ ఎక్కడ ఉందొ కూడా తెలియదు. అలాంటి వారు నియోజకవర్గన్నీ అభివృద్ధి చేస్తాము అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అనిల్ చౌదరి, సామ బుచ్చిరెడ్డి ,సుమన్ గౌడ్,శివశంకర్, పొగుల రాంబాబు, కాజా శ్రీనివాస్, జగన్మోహన్ రావు మరియు పలువురు నాయకులు, చుట్టుపక్కల పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టో విడుదల

- కబ్జాల బారి నుంచి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ
- కార్పొరేటర్లతో కలసి లోకల్ మ్యానిఫెస్టోను విడుదల చేసిన సామ రంగారెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (మనం న్యూస్) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి లేకుండా అర్హులైన అందరికీ చేరువయ్యేలా చేయడమే బీజేపీ లక్ష్యమని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లతో కలసి సామ రంగారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి, ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలు మాయ హామీల కరపత్రాలన్నారు. క్షేత్ర స్థాయిలోని ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేది ఒక్క బీజేపీ మ్యానిఫెస్టో మాత్రమే అన్నారు. బీజేపీ రాష్ట్ర స్థాయి మ్యానిఫెస్టోలో జీహెచ్ఎంసీ పరిధిలో వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చోటు దక్కడమంటే, వరద, డ్రైనేజి సమస్యలతో సతమతమువుతున్న ఎల్బీనగర్ పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గ స్థాయి, డివిజన్ స్థాయి సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోను విడుదల చేశామన్నారు. ఈ మ్యానిఫెస్టోను కూడా క్షేత్ర స్థాయిలో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ఎల్బీనగర్ పబ్లిక్ మ్యానిఫెస్టోలోని హామీలను కూడా కార్పొరేటర్ల సహకారంతో నెరవేరుస్తానని సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఏవేవో హామీలు ఇచ్చి వాటిని పరిష్కరిస్తున్నట్టుగా తప్పుడు ప్రచారం చేసుకుని, కోర్టు కేసుల వల్ల సమస్య పరిష్కారం కాలేదని, జీవోలో తప్పులు దొర్లడం వల్ల తాము ఇచ్చిన హామీని ప్రస్తుతం నెరవేర్చలేక పోయామని, మరోసారి అవకాశం ఇస్తే వాటిని నెరవేరుస్తామని ఓట్ల కోసం వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ డివిజన్లలో ఉన్న సమస్యలను ఈ మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగిందని, బీజేపీ కార్పొరేటర్ల సహకారంతో, బీజేపీ కార్పొరేటర్లు లేని డివిజన్లలో బీజేపీ శ్రేణుల సహకారంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. బీజేపీ కార్పొరేటర్లు తమ తమ డివిజన్లలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నప్పటికీ, ఎమ్మెల్యే సుధీర్రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కొరకు వాటిని అడ్డుకుంటూ తన ఇమేజ్ను పెంచుకోవడానికి ఎలాంటి కుటిల యత్నాలు చేశాడో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజాసేవ చేయడానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, జీహెచ్ఎంసీ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపిస్తే, కార్పొరేటర్లతో కలసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నిధుల్లో అధిక భాగం కనీస మౌలిక వసతులు లేని శివారులోని నూతన కాలనీతో పాత కాలనీల్లో ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కేటాయిస్తానన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చూస్తానన్నారు. ప్రజాతీర్పును అపహాస్యం చేస్తూ, గెలిచిన తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యే వల్ల జరిగిన జీవన విధ్వంసం మిగిల్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చంద్రా గార్డెన్ నుంచి సాగర్ రింగు రోడ్డు వరకు, సాగర్ రింగు రోడ్డు నుంచి నాగోల్ వరకు యూజీడీ, స్ట్రామ్ వాటర్ ప్రధాన పైప్లైన్లను రోడ్లు ధ్వంసం కాకుండా టన్నెల్ ద్వారా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పైప్లైన్ వల్ల హయత్నగర్, నాగోల్, మన్సూరాబాద్, బీయన్రెడ్డినగర్, కొత్తపేట డివిజన్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా హయతనగర్ ఆర్టీసీ బస్టాండ్ వెనక గల ఖాళీ స్థలంలో ఆడిటోరియం ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జాకు గురికాకుండా పరిరక్షించి, సుందరీకరణకు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలను పరిరక్షించి ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామన్నారు. సర్వే నెం.58 ఫత్తులగూడలోని నిరుపేదలందరికీ ఇంటి స్థలం పట్టాలు ఇప్పిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తీర్చడం కొరకు సుష్మా చౌరస్తా నుంచి కామినేని చౌరస్తా వరకు యుద్ధ ప్రాతిపదికన 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టి, రోడ్డు విస్తరణలో భూమి పోయిన వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన వీరన్నగుట్ట శివాలయాన్ని నియోజకవర్గంలోని ప్రజలు అందరూ దర్శించే విధంగా ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. హయత్ నగర్–ఇంజాపూర్ రోడ్డు మరియు హయత్నగర్–సాహెబ్నగర్–బీయన్రెడ్డినగర్ రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. లోపభూయిష్ట జీవోలతో మభ్యపెడుతున్న వారికి భిన్నంగా రిజిస్ట్రేషన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. వరద ముంపు కాలనీల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. నూతనంగా వెలసిన కాలనీల్లో వోల్టేజి సమస్య పరిష్కారం కొరకు పెరిగిన జనాభాకు అనుగుణంగా సబ్ స్టేషన్ల ఏర్పాటు కొరకు చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల సమస్య పరిష్కారం కొరకు, అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేయడం కొరకు అన్ని డివిజన్లలోని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వృద్ధుల సంక్షేమం, రీక్రియేషన్ కొరకు అన్ని డివిజన్లలో సీనియర్ సిటిజన్ల భవన నిర్మాణాలు చేపడతామన్నారు. నియోజకవర్గంలోని అన్ని హాస్పిటళ్లలో సౌకర్యాలు కల్పించి, అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కొరకు జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజిలను అప్గ్రేడ్ చేస్తామన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో శుద్ధమైన మంచినీటిని అందించడం కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ్మారెడ్డి, కళ్లెం నవజీవన్రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, రాగుల వెంకటేశ్వర్రెడ్డి, నాయికోటి పవన్కుమార్, బద్దం ప్రేమ మహేశ్వర్రెడ్డిలతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ మూడు పార్టీలకు ఓట్లు వేస్తే.. మూసీ నదిలో వేసినట్లే

**రంగారెడ్డి బ్యూరో/ఎల్బీనగర్ , నవంబర్ 22 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రజలు ఓట్లు వేస్తే మూసి నదిలో వేసినట్లు నని బహుజన లెఫ్ట్ పార్టీ బలపరిచిన వర్కర్స్ పార్టీ అభ్యర్థి రాయబండి పాండురంగం గడపగడపకు ప్రచారంలో ఓటర్లకు తెలియజేశారు. బుధవారం రోజున ఎల్బీనగర్ నియోజకవర్గం లో సూర్యదయ కాలనీ, మనసురాబాద్, బ్యాంక్ కాలనీ,చంద్రపురి కాలనీ,పిండి పుల్లారెడ్డి నగర్, ఓంకార్ నగర్, తదితర కాలనీలో గడపగడపకు ప్రచారం భాగంలో ఓటర్లను ఆకర్షించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగా చారి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రతి గడపగడపకు 60 శాతం ప్రజల వద్దకు వెళ్లి ఓటర్లను ఆకర్షించారు. టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే ఓటేసినంక ఓడ మల్లన్న ఓడ దిగినంక బోడి మల్లన్న అన్న చందంగా వ్యవహరిస్తారని, ఆ మూడు పార్టీల వారు గెలిచినక ఏ పార్టీలో ఉంటారో ఎక్కడ ఉంటున్నారో ఎవరికి తెలియని పరిస్థితి అయోమయంగా ఉంటుందని, వారు చెప్పే మాటలు కల్లబొల్లి మాటలు వినకుండా ఓటర్లు, ఈసారి తప్పనిసరిగా ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మార్పులో భాగంగా కత్తెర గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పాండు రంగాచారి కోరారు.. ఈ ఈ ప్రచారంలో ఒప్పు యాదయ్య మోత్కూరు మల్లాచారి, మల్లోజు శేఖరా చారి, ఎస్వి రాములు, అల్వాల శ్రీనివాస్ గౌడ్, ఆ శోభ



రాణి గోపిక మరియు విద్యార్థులు మహిళలు యువకులు. వృత్తిదారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రాకకై ముస్తాబవుతున్న సభ ప్రాంగణం

బాలాపూర్ బ్యూరో, నవంబర్ 22 (మనం న్యూస్) : గులాబీ పార్టీ సృష్టికర్త, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండంతో ప్రచారం ముమ్మరం చేశారు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ ఆర్ సి ఐ రోడ్డులో నిర్వహించే ప్రజాశీర్వాద సభల్లో పాల్గొనేందుకు 23వ తేదీ గురువారం ఉదయం సుమారు 10 గంటలకు విచ్చేస్తున్నారు. ఈ సందర్భముగా సభా ప్రాంగణాన్ని స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పరిశీలించారు. నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. దేశానికే ఆదర్శంగా నిలిచే పథకాలను ప్రవేశపెట్టి అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని, వీటిపై ప్రజలకు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు



బాలాపూర్ బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్) : పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో 19 సంవత్సరాల బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు రాణా ఇన్స్పెక్టర్ కె. సతీష్ తెలిపారు. కేసుకు సంబంధించి ఇన్స్పెక్టర్ తెలిపిన పూర్తి వివరాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఖాదర్ పాషా, గౌసియా బేగం దంపతులు జీవనోపాధి నిమిత్తము మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామం రమాదేవి హాస్పిటల్ దగ్గర వచ్చి అద్దె ఇంట్లో నివసిస్తూ స్థానికంగా లేబర్ పని చేసేవారు. వారి చిన్న కూతురు సాజీదా (19) ప్రయివేట్ ఉద్యోగం చేసేది. ఇదిలా ఉండగా 20వ తేదీ సోమవారం మధ్యాహరణం ఒంటి గంటకు పని నుండి ఇంటికి వచ్చి నప్పుడు ఆరోజు ఇంట్లోనే ఉన్న వారి కుమార్తె కనిపించలేదు. ఆందోళకు గురైన తల్లిదండ్రులు ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు బంధువులలో వద్ద వాకబు చేయగా ఎలాంటి సమాచారం తెలియక పోవడంతో రంగనాయకుల కాలనీలో నివసించే భాస్కర్ అనే అబ్బాయిపై అనుమానం వ్యక్తం చేస్తూ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి పరిసరాలలోని సీసీ కెమెరాల ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని అన్నారు.

# విశ్వనగరంగా హైదరాబాద్

సరూర్ నగర్, నవంబర్ 22 (మనం న్యూస్) :పెద్ద ఎత్తున హాజరైన ప్రజలనుద్దేశించి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా మారుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గానికి సంభవించింది 5 వేల డబుల్ బెడ్ రూమ్ లు సరూర్ నగర్,ఆర్ కె పురం డివిజన్లకు సంభందించి మంజూరు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ లో కర్ఫ్యూ లేదని,తెలంగాణలో కరువులేదన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం మీదుగా ఉన్న మెట్రో మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే నగరానికి నలువైపులా విస్తరించనున్నట్లు తెలిపారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సరూర్ నగర్ డివిజన్లలో జరిగిన ఎన్నికల సభల్లో సబితా ఇంద్రారెడ్డి ప్రసంగించారు. పెరుగుతున్న జనాభా అవసరాలకను గుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రహదారుల నిర్వహణ, పచ్చదనం, నర్సరీల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, పబ్లిక్ టాయిలెట్ల కోసం అవసరమైన స్థలాల గుర్తింపు వంటి చర్యలను చేపట్టిందని తెలిపారు. ఎల్ బి నగర్ ప్రాంతంలో వచ్చిన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు సరూర్ నగర్, ఆర్ కె పురం ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ సమస్యల నుండి విముక్తి కల్పించయ న్నారు. స్థానికంగా అధునాతనమైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించబోతున్నామని తెలిపారు. గతంలో మంచినీటి సరఫరాలో ఎన్నో ఇబ్బందులు ఉండేవని, నేడు పుష్కలంగా మంచినీటి సరఫరాను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం బస్తీ దవాఖానాలను ప్రారంభించామని, వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.సరూర్ నగర్ డివిజన్ పరిధిలో ఎన్నో సమస్యలు పరిష్కరించామని, ఇంకా కొన్ని సమస్యలు పరిష్కరించాల్సి ఉందని మంత్రి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అంటూ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నం చేస్తుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎన్నికలు సమీపించగానే ప్రజల ముందుకు వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల కార్డు ఉన్నవారందరికి సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయలకే అందిస్తామని పేర్కొన్నారు. పేద మహిళలకు ప్రతి నెలా 3 వేల రూపాయలను అందిస్తామని, ప్రతి కుటుంబానికి 5 లక్షల కే సి ఆర్ బీమా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని మహేందర్ యాదవ్ ,పారుపల్లి అనితా దయాకర్ రెడ్డి ,బేరా బాలకిషన్ ,లోకసాని కొండల్ రెడ్డి ,దర్పలి అశోక్ ,ఇంటూరి అంకిరెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో సర్పంచులు పుస్తెలు తాకట్టు పెట్టుకున్నారు

- మల్ రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి..
- గిరిజనుల అభివృద్ధి కోసం బిజెపి సమగ్ర ప్రణాళికలు..



ఇబ్రహీంపట్నం, నవంబర్22 (మనం న్యూస్) : యాచారం మండలంలోని పలుగ్రామాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు ప్రచార యాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారు. అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో పార్టీలకు మనం అవకాశం ఇచ్చామని, మన దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన నరేంద్ర మోదీని బలపరిచేందుకు బీజేపీ ఓటు వేయాలని కోరారు. దేశంలో సమూల మార్పు కావాలంటే బిజెపినే గెలిపించుకోవాలన్నారు. తనకు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికి మంచిరెడ్డి 15 ఏండ్లు పాలించాడు. అసైన్డ్ భూములు, పట్టా భూములు పేదల దగ్గర బెదిరించి కొనుక్కొని వాటిని కోట్లకు అమ్ముకుంటున్నాడు. ఇప్పుడు అవన్నీ కుమ్మరించి మళ్ళీ గెలిచే ప్రయత్నం చేస్తున్నాడని, నియోజకవర్గంలో అతని ఆటలు సాగవని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంగారెడ్డిని మల్‌రెడ్డి కాదు అతను మాల్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ బీఆరెస్ ప్రభుత్వం చేసిన ఆరాచకాలే కేసీఆర్‌ను ఇంటికి సాగనంపుతాయని అన్నారు. యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవినీతిపరులకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని, ప్రజలు ఎప్పుడో కాంగ్రెస్ ని మరిచిపోయారని, పెయిడ్ మీడియాతో సామాజిక మాధ్యమాల్లో ఊదరగొట్టినంత మాత్రాన ప్రజల్లో ఉన్నట్టు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్ యాదగిరి రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, మాధవాచారి, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకుంటాం

- ఎన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు సక్రమంగా వస్తున్నాయి
- ఊళ్లల్లో నీళ్ల కంటే మద్యం ఎక్కువగా దొరుకుతుంది
- మళ్లీ బీఆర్ఎస్ కు ఓటేస్తే రేషన్, ఫించన్, దళిత, బీసీ బంద్
- ఆర్టీసీ, కరెంటు ఛార్జీలు పెంచినా... కేసీఆర్ గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకున్నా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఏనాడూ నోరు మెదపలేదు
- కందుకూరు మండలంలో విస్తృతంగా ప్రచారం చేసిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్





మహేశ్వరం, నవంబర్ 22 (మనం న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గూడూరు, మాలగూడూరు, కటికపల్లి, అన్నోజి గూడ, ఎన్టీఆర్ తండా బెగర్ కంచ, మీర్ఖాన్ పేట, ఆకులమైలారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఫార్మాసిటీతో రైతుల భూములతో భూదందా చేస్తున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై మండిపడ్డారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పేదలకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్స్, ఫించన్లు, దళిత, బీసీ ఇవ్వకుండా బీఆర్ఎస్ సర్కార్, సీఎం కేసీఆర్ ఇవ్వకుండా తెలంగాణ సమాజాన్ని వంచిస్తున్నారని శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్, ఎగ్గిడి సత్తయ్య, కందుకూరు అధ్యక్షులు అశోక్ గౌడ్, ఎంపీపీ మంద జ్యోతిపాండు, ప్రజాప్రతినిధులు సాధ మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, బక్క మల్లేష్, వసంత కృష్ణా గౌడ్, గౌర ప్రభాకర్, రేఖా బాబురావు, పరికుప్పల బాలరాజు, హరిబాబు, మహేందర్, పున్న భిక్షపతి, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, అర్చన వెంకన్న, సురేష్, మల్లేష్, బీజేవైఎం అధ్యక్షులు లింగం యాదవ్, బుర్ర దిలీప్ గౌడ్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మా నాన్నను ఆశీర్వదించండి

- గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య చేతన్



**కోటిపల్లి నవంబర్ 22 (మనం న్యూస్):** చేతి గుర్తుకు ఓటు వేసి మా నాన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని గడ్డం ప్రసాద్ కుమార్ కూతు రు అనన్య చేతన్ కోరారు. బుధ వారం నాడు కోటపల్లి మండలంలోని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు తీసుకు వెళ్తూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమని దొరల పాలనకు చరమ గీతం పాడాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేసి తీరుతామని, రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయలు మాఫీ చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా యన్నారం విచ్చేసిన అనన్య చేతన్ కు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**కోటపల్లి నవంబర్ 22 (మనం న్యూస్) :** కోటప్పల మండలంలోని బుగ్గపూర్ గ్రామానికి చెందిన నలుగురు వార్డు మెంబర్లతో పాటు భారీగా యువకులు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తాండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ ముందుంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారితో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి

- మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు



**కోటపల్లి నవంబర్ 22 (మనం న్యూస్):** నేడు వికారాబాద్ లో జరిగే కెసిఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో నుండి పెద్ద ఎత్తున వేరే అధికారులు వికారాబాద్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని, టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో గడప గడపకు తీసుకు వెళ్లాలని మూడోసారి వికారాబాద్ నియోజ కవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# కాంగ్రెస్ కనీసం ప్రజలకు తాగునీరు అందించలేదు

- 58 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలే
- కాంగ్రెస్ వచ్చేది లేదు సచ్చేది లేదు
- రైతు బంధు పథకం ద్వారా ప్రజల సొమ్ము దుబారా అవుతుందన్నది దుష్ప్రచారమే
- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తి
- పథకాలు కావాలంటే పైలెట్‌కే ఓటు వేయండి
- సంక్షేమాన్ని ఆగకుండా అమలు చేస్తాం
- వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



**వికారాబాద్, నవంబర్ 22, మనం ప్రతినిధి:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందివ్వలేదని సీఎం కేసీఆర్ విమర్శించారు. 58 ఏళ్ల పాలనలో తాగునీరు కాదు ,సాగునీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూ రు పట్టణంలోని విలియం మూన్ హై స్కూల్ గ్రౌండ్ లో బుధవారం జరిగిన ప్ర జా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 15 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం వచ్చాక పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గుర్తించామని రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని సీఎం కేసీ ఆర్ అన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం సొంత పార్టీని గెలిపించుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలోరకంగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు రైతుబంధు పథకం అమలు ద్వారా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుంది దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ప్రశ్నించారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో చూడండి కాంగ్రెస్ అధికారంలో





ఉన్న ఆ రాష్ట్రంలో ఐదు గంటలు మాత్రమే వ్యవసారం గానికి కరెంటు సరఫరా అవుతుందని అయితే ఇక్కడ తాము 24 గంటలు నాణ్య మైన కరెంటు అందిస్తున్నామని సీఎం చెప్పారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమని ప్రజలు సరైన విధంగా ఆలోచించి సమర్థులని ఎన్నుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి పథకాన్ని రద్దుచేసికాంగ్రెస్ భూమాత పథకాన్ని తీసుకువస్తామని చెబుతోందని అయితే ఇది భూమాత నా భూ. .మేతనా.. అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అంటేనే పైరవీల రాజ్యమని సీఎం కేసీఆర్ విమర్శించారు.సేవాలాల్ సమాజం పైలెట్ రోహిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపడం ఆనందంగా ఉంది అని అన్నారు. బంజారాహిల్స్‌లో బంజారా ఉంది కానీ బంజారా జాతి వాళ్లు లేరు,సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. వారి కోసమే బంజారాహిల్స్ లో బంజారా భవన్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.24 గంటల కరెంటు ఉండాలంటే రోహిత్ రెడ్డిని గెలిపించండి,రోహిత్ రెడ్డి గెలిస్తేనే ఎకరాకు రూ. 16 వేలు రైతుబంధు వస్తుంది అని అన్నారు.రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడిన వ్యక్తి అని అన్నారు. బిజెపి నాయకులు ప్రభుత్వంపై కుట్ర పన్నితే ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దాన్ని భగ్నం చేశారని వివరించారు.దీపావళి పండుగను ఎలా ఘనంగా జరుపుకుంటున్నామో రంజాన్ అదేవిధంగా జరుపుకుంటున్నామన్నారు.మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదనీ,కాంగ్రెస్ మైనార్టీలను ఓటు బ్యాంకు గానే చూసిందనీ. విమర్శించారు.పది సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.కాంగ్రెస్ హయాంలో కరెంటు నీటి సమస్యలు ఏ విధంగా ఉండేవో గుర్తు చేసుకోండి అని అన్నారు. పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితి ఇప్పుడు ఏమైంది.అక్కడ ఐదు గంటలు మాత్రమే కరెంటు వస్తుంది అని అన్నారు.అక్కడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ నిలబెట్టుకుంటుందా అని ప్రశ్నించారు.నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధిని పల్లె పల్లెకు తీసుకువెళ్లామని తెలిపారు. తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా 24 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో తాండూర్ కు అనేకసార్లు వచ్చా అని అన్నారు.ఇంతమంది ప్రజలను చూస్తుంటే తాండూరు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని అర్థమైందనీ సీఎం కేసీఆర్ అన్నారు. తాండూర్ లో జరిగిన సభలో సీఎం కేసీఆర్ స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని పలు విధాలుగా ప్రశంసించారు. మంత్రి మహేందర్ రెడ్డి పెద్ద మనసుతో తాండూర్ స్థానాన్ని పైలెట్ రోహిత్ రెడ్డికి వదిలిపెట్టి భారీ మెజారిటీతో గెలిపిద్దామని తనతో చెప్పారని చెబుతూ ఆయన ఆశీస్సులు కూడా మనకు ఉన్నాయనీ మంత్రి మహేందర్ రెడ్డికి ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. పైలట్ రోహిత్ రెడ్డి నిజాయితీకి నిలబడ్డ మనిషి అని బిజెపి వాళ్లు కుట్రలు చేస్తే వాటిని తిప్పి కొట్టిన వ్యక్తి రోహిత్ రెడ్డి అని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. అందుకే రోహిత్ రెడ్డి వెనుకబడిన తాండూర్ ప్రాంతం అభివృద్ధికి ఏది అడిగితే అది కాదనకుండా నిధులు మంజూరు చేశానని సీఎం కేసీఆర్ వివరించారు.ఆయన వ్యక్తిగతంగా ఏది అడగలేదు. తాండూర్ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ కొత్తగా పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. రోహిత్ రెడ్డి సభలో కోరిన



కోరికలు ఢిల్లీ వెళ్లి తీర్చుకోవచ్చేవి కావు ఇక్కడే హైదరాబాద్ లోనే తీర్చుకుందామని సీఎం కేసీఆర్ పరోక్షంగా కాంగ్రెస్ విమర్శించారు.పైలట్ రోహిత్ రెడ్డి యువకుడు, స్థానికుడు, కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అని మీరు న్యాయం చేయండి కారు గుర్తుకు ఓటు వేసి సొంత పార్టీని గెలిపించాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కోరారు. మంత్రి మహేందర్ రెడ్డి మాటాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణ కొత్త రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు.. పైలట్ రోహిత్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైన రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో. తాండూరు భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని తాండూరులో బీఆర్ఎస్ కు బంపర్ మెజార్టీ వస్తుందని తెలిపారు సీఎం కేసీఆర్ కు సమస్యలపై విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో పీజీ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, తాండూర్ ప్రాంతంలో కంది బోర్డును ఏర్పాటు చేయాలని, స్థానికంగా నాపరాల్ల గనులకు కరెంటు విషయంలో రాయితీ ఇవ్వాలని, రాయల్టీని తగ్గించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరి కేశవరావు జాదవ్, స్పీకర్ మధుసూదన చారి, చేవెళ్లఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పర్యాద కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్ రెడ్డి,జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, వైస్ చైర్ పర్సన్ దీప, మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి , ఎంపీపీ బాలేశ్వర్ గుప్త (,యాలాల), అనురాధ, (పెద్దేముల ), జెడ్పీటీసీలు గౌడి మంజుల, సంధ్యారాణి, తాండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయూం), ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు విలువలేదు

- తాండూరులో బయటి వ్యక్తులకు స్థానం లేదు..
- ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయం..
- నమ్మి మోసపోవద్దు..



**వికారాబాద్, నవంబర్ 22, మనం ప్రతినిధి:** ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మాజీ స్టేట్ జనరల్ సెక్రెటరీ హేమంత్ కుమార్ కాంగ్రెస్ నాయకులు  ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ లో చేరిక.. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి ఇన్ని సంవత్సరాలు ఎనలేని సేవ చేసినప్పటికీ సరి అయిన ప్రాధాన్యం లేకపోవడం చేత బిఆర్ఎస్‌లో చేరామన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానపరచడంలో ముందుంటుందన్నారు. తాండూరులో కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదని స్థానం లేదని అలాంటి పార్టీలో ఉండడం ఇష్టం లేక నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. అనునిత్యం తాండూరు అభివృద్ధికి పరితపించే వారి వెంట ఉండాలనే సదుద్దేశంతో నేడు గులాబీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు.

## ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 22(మనం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాజీ నగర్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కాంగ్రెస్ నేత కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుమార్తె కొలన్ మేఘనా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీలో ఉన్న ప్రతి సమస్యలు అడిగి తెలుసుకుని ఎన్నికల్లో గెలిచిన తర్వాత కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించ వలసిందిగా వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు ఉన్నారు.

# చిప్పకూడు తిన్నా కూడా సిగ్గు రాలేదు

- ఏకానపని చేయని రేవంత్ రెడ్డిని ఓడించండి
- నీతినియమం లేనివ్యక్తి సిఎం ఎలా అవుతాడు?
- తెలంగాణ ఉద్యమం లో ఆంద్రోళ్ళ సంకలో ఉన్నాడు
- కాంగ్రెస్ గెలిస్తే దలారీల పెత్తనం
- ప్రజలమధ్యలో ఉండే నరేందర్ రెడ్డి ని గెలిపించండి
- ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ దళపతి కేసీఆర్



**కోడంగల్ నవంబర్ 22 మనం న్యూస్ :** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణ కేంద్రంలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభకు హాజరైన గులాబీ దళపతి, బిఆర్ ఎస్ పార్టీ అధిపతి కేసీఆర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ,పని చేసేవాళ్ళకు, అందుబాటులో ఉండేవారికి పట్టం కడితే అభివృద్ధి జరుగుతదని అన్నారు.ఎన్నికల పోటీలో ప్రతి అభ్యర్థి వెనకాల ఓ పార్టీ ఉందనీ, ఆ పార్టీల చరిత్ర, పార్టీ యొక్క దృక్పథం తెలుసుకొని ఓటు వేయా లన్నారు. కోడంగల్ బిఆర్ ఎస్ అభ్యర్థి పట్నంనరేందర్ రెడ్డి వెనకాల బిఆర్ ఎస్ పార్టీ ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పుట్టిన పార్టీ అన్నారు. 15 సంవ త్సరాలు హోరాహోరీగా పోరాడి తెలంగాణ ను సాధించుకున్నామన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్సని,50



ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో ఆకలి, చా వులు, వలసలు, లతో, సాగునీరు, తాగునీరుతో ప్రజలు అరిగోస పడ్డారని ఆవే దన వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న పదేళ్ళ పాలనలో పేదల సంక్షేమం కోసం వృద్దాప్య పింఛను పెంపు, కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్, ఇంటింటి తాగునీరు, ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ వంటివి అందించి ప్రజలకు అండగా నిలిచామన్నారు. ఏర్పడిన తెలంగాణ లో వలసలు ఆగిపో యాయని, రైతు ఆత్మహత్యలు ఆగిపోయాయని, అన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం రైతు బంధు పథకం తీసుకువచ్చిందే బిఆర్ ఎస్ పార్టీ అనీ, రైతు బంధు పథకం దేశంలో ఏరాష్ట్రంలో కూడా లేదని, కేవలం తెలంగాణ లో మాత్రమే రైతు బంధు పథకం అమలు చేసి, రైతు బంధు, రైతుభీమా, వడ్లకు మద్ద తు ధర ఇచ్చి ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు పక్షాన నిలబ డిన ఏకైక ప్రభుత్వం బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్నారు.పొరపాటున కాంగ్రెస్ గెలి స్తే మళ్ళీ మూడు గంటల కరెంటు వస్తుందనీ, ధరణి యాప్ ని తొలగించి, భూ మాత యాప్ తెస్తామంటున్నారనీ, భూమాత కాదు భూమేత నాయకులు కాంగ్రె స్ నాయకులనీ ఎద్దేవాచేశారు. దేశంలో ఏరైతు దగ్గర కూడా10 హెచ్ పి బోరు మోటారు వాడరనీ,రేవంత్ రెడ్డి 10 హెచ్ పి మోటార్ వాడాలంటున్నాడనీ,19 హెచ్ పి మోటార్ కొనడానికి 50-60 వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇంత ఖర్చు రేవంత్ రెడ్డి భరించి రైతులకు 10 హెచ్ పి మోటార్ అందిస్తాడని ఘాటు వాఖ్యలు చేశారు. కాంగ్రెస్ గెలిస్తే మళ్ళీ దలారీల, పైరవీల పాలన వస్తుందని, రైతులపై వీఆర్వో ల పెత్తనం కొనసాగుతదని,పొరపాటున కూడా కాంగ్రెస్ కు ఓటు వేయరాదని గుర్తు చేశారు.ఇక్కడ గతంలో తొమ్మిదేళ్లు పాలించిన రేవంత్ రెడ్డి ఏనాడూ ప్రజలకు అందుబాటులో ఉండలేదనీ, ఆల్తూ-



ఫాల్తూ మాట్లాడుతూ నోటికి వచ్చినట్లు మాట్లాడడం తప్ప చేసేది లేదని విమర్శించారు. 50లక్షల నగదు రూపాయల తో పట్టబడ్డ రేవంత్ రెడ్డి జైల్లో చిప్పకూడు తిన్న కూడా సిగ్గు రాలేదని అన్నారు.. పట్నంనరేందర్ రెడ్డి ఐదేళ్ల కాలంలో, కరోణ కష్టకాలంలో సైతం ప్రజలకు అందుబాటులో ఉన్నారనీ, కోట్లాది రూపాయల నిధులతో కోడంగల్ ను అభివృద్ధి చేశారని  గుర్తు చేశారు.. ప్రజలకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డి కావాలో? ఆల్తూ -ఫాల్తూ మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి కావాలో?ఆలోచించి ఓటు వేయాలని,కారు గుర్తు కు ఓటు వేసి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు..ఈ సారి నరేందర్ రెడ్డి ని గెలిపిస్తే మంత్రి అవుతాడని, కోడంగల్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని భరోసా ఇచ్చారు..తనపై గజ్వేల్ లో పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డిని అక్కడి ప్రజలు అంగి ఊడగొడుతున్నారనీ, కోడంగల్ ప్రజలు లాగు ఊడగొట్టాలనీ హితువు పలికారు...అనంతరం వైఎస్సార్ టిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ తమ్మలి బాల్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పుర్ర బాలకిషోర్ యాదవ్, టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు స్వరూప లన బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేశవరరావు, మధుసూదనాచారి, మంత్రి పట్నంమహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కోస్గి మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష,బాల్ సింగ్, కోట్ల యాదగిరి, కోట్ల మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 22, మనం ప్రతినిధి:** యాలాల మండలంకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం బీఆర్ఎస్ యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు నర్సింహారెడ్డి, ఎస్ఐఐసీ కుర్వ కిష్టప్పలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు విఠల్ నాయక్, నాయకులు అక్బర్ బాబ, మున్సిపల్ కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, నాయకులు కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

- అధ్యక్షుడు పెండ్యాల నగేష్



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 22 (మనం న్యూస్) :** విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం సుల్తాన్‌పూర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద శర్మ అన్నారు. బుధవారం ఆర్కే పురం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు బడం గ్రేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, నీయోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నర్సింహ గౌడ్, దుబ్బాక శేఖర్, గొడుగు శ్రీనివాస్, సాజిద్, కంచర్ల శేఖర్ , జహీరా తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై ప్రచారం

- కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- బిఆర్ఎస్‌కు ఓటేస్తే కాంగ్రెస్‌కు ఓటేసినట్టే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 22(మనం న్యూస్) :**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కు మద్దతుగా బుధవారం చింతల్ డివిజన్ లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అన్న మయ్య మాట్లాడుతూ శ్రీశైలం గౌడ్ మంచి వ్యక్తిని కుత్బు ల్లాపూర్ అభివృద్ధి శ్రీశైలం కొడితే సాధ్యమవుతుందని అందుకే తనకు మద్దతుగా వచ్చానని తెలిపారు. ప్రజలందరూ బిజెపికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. అంతకు ముందు కూన శ్రీశైలం గౌడ్ సూరారం, గాగిల్లాపూర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే కాంగ్రెస్‌కు ఓటు వేసినట్టే అని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ నేతలందరూ బిఆర్ఎస్‌లో చేరుతారని ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి గెలిచిన తర్వాత అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇప్పిస్తానని, షాపూర్ నగర్‌లోని ఈఎస్ఐ హాస్పిటల్ ని ఆధునికంగా మార్చి.. ఎర్రగడ్డలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ కి దీటుగా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమలం గుర్తుకు ఓటేద్దాం.. సామ రంగారెడ్డి అన్నను గెలిపిద్దాం



**ఎల్బీనగర్, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో షికారా ఎన్క్లేవ్, పటేల్ నగర్, రాఘవేంద్ర నగర్ కాలనీ, సాయి రామ్ నగర్ కాలనీ, మారుతీ నగర్ కాలనీ, అంజి రెడ్డి నగర్ కాలనీ, ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి శ్రీ సామ రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, కృపాకర్ రెడ్డి, చెల్లా శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీకాంత్, చీర గణేష్, శ్రీధ ర్ గౌడ్, మరియు వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యుల తదితరులు పాల్గొన్నారు.



## కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియ (చాయ్) నిబద్ధత వెలకట్టలేనిది

- మాజీ ఐఏఎస్ జగదీశ్వర్
- బుద్ది మంద్యత దివ్యంగుల కొరకు నవదర్షన్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడం కోసం కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( చాయ్) వారికి నిబద్దతతో చేస్తున్న సేవలు వెలకట్ట లేనివని మాజీ ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ అన్నారు. వి- గార్డ్ సహకారంతో చాయ్ ఆధ్వర్యంలో 'నవధరషన్' అనే కొత్త ప్రాజెక్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా 10 ప్రత్యేక పాఠశాలల నుండి వచ్చే మూడు సంవత్సరాలలో 1000 మంది మేధో వైకల్యం ఉన్న పిల్లలు ప్రయోజనం పొందుతారని తెలిపారు . ఈ ప్రాజెక్ట్ యొక్క అంతిమ లక్ష్యం ప్రత్యేక విద్య, చికిత్స , వృత్తి నైపుణ్యాల మద్దతు ద్వారా పిల్లలను శక్తివంతం చేయడం, పిల్లలు వారి కుటుంబాలు వారి జీవితాల్లో అభివృద్ధిని తీసుకురావడానికి సహాయ పడుతుంది అని అన్నారు. వి గార్డ్ మాథ్యూ అబ్రహం మాట్లాడుతూ తెలంగాణలో మేధో వైకల్యం ఉన్న పిల్లలకు సాధికారత కల్పించడానికి నిబద్ధత, మేధో వైకల్యం ఉన్న పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు , చేరికను పెంపొందించడానికి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్, డిపార్ట్మెంట్ మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమం మోతి, శ్రీకుమార్, ఆంటోనీ సెబాస్టియన్, బాబు ఆరావల్, ,ప్రదీష్ , చాయ్ ప్రోగ్రాం మేనేజర్ విశాల్ గుప్తా, రాజు ,సోమశేఖర్, వెంకట్రావు ,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## అలిగి అదృశ్యమైన విద్యార్థి



**బాలాపూర్ బ్యూరో, నవంబర్ 22 (మనం న్యూస్):** పహాడీషరీఫ్ పోలీసుస్టేషన్ పరిధిలో విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు ఠాణా ఇన్స్పెక్టర్ కె.సతీష్ తెలిపారు. మిస్సింగ్ కు సంబంధించి ఇన్స్పెక్టర్ తెలిపిన పూర్తి వివరాల మేరకు హ యత్నగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తుక్కుగూడ సర్వే నెం. 196లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. 16వ తేదీ గురువారం అక్కడికి వచ్చిన అతని కుమారుడు కీర్తి చందన్ రెడ్డి (20) ముందు రోజు తన చదువు విషయంలో తండ్రి కొడుకుల మధ్య ఏర్పడిన మనస్పర్థలతో తుక్కుగూడ వచ్చిన అతను అక్కడి నుండి ఇంట్లో వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అదృశ్యమయ్యాడు. అతని ఫోన్ నంబర్ 7396937661కి 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఫోన్ రింగ్ అవుతున్న రిసీవ్ చేయలేదు.

గత రెండు రోజుల నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో మరియు బంధువులు, మిత్రువుల వద్ద వాకబు చేయగా ఎలాంటి సమాచారం తెలియక పోవడంతో తనకు నచ్చిన కోర్సులో చేరడంపై తాను అంగీకరించకపోవడంతో అలిగి అదృశ్యంమైనట్లు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నామని అన్నారు.




మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి (శ్రీమన్నారాయణ), లక్ష్మిల కూతురు మమతా రెడ్డి నిశ్చితార్థ వేడుకకు బుధవారం వనస్థలిపురంలోని కిన్నెర గ్రాండ్‌లో జరిగిన వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ. ఈ కార్యక్రమంలో నాయకులు నియోజకవర్గ ఉద్యమకారుల కన్వీనర్ న్యాలకొండ శ్రీనివాసరెడ్డి, పెంబర్తి శ్రీనివాస్ నాయిని తదితరులు పాల్గొన్నారు.

\- రంగారెడ్డి బ్యూరో నవంబర్ 22 మనం న్యూస్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడా లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఎల్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కమిటీల సభ్యుల సమన్వయ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క , ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు , తమిళనాడు వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఎంపీ విష్ణు ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

\- మహేశ్వరం, నవంబర్ 22 (మనంన్యూస్)

## బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేంకటేశ్వరనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన డివిజన్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేంకటేశ్వరనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన డివిజన్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం. ఉద్యమ బాటలో నడిచి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ దేశంలోనే నెం.1 రాష్ట్రంగా నిలబెడుతూ, రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలకు అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, మున్నూరుకాపు సంఘం వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోళ్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బొదాసు లక్ష్మీనారాయణ, బొదాసు రవి, సంఘం అధ్యక్ష కార్యదర్శులు రౌతు బాబు రావు, ఆకుల శ్రీనివాస్, కోశాధికారి జంగిలి యాద గిరి, సభ్యులు భానురి సత్తయ్య, ఔషెట్టి నర్సింహా, కొంతం శ్రీనివాస్, సిద్ది అశోక్, మొలక కృష్ణవేణి పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఏఎస్ రావు నగర్ డివిజన్ భవానీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 10లో కాలనీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఏఎస్ రావు నగర్ డివిజన్ భవానీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 10 లో కాలనీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వారు సమావేశంలో కాలనీకి సంబంధించిన సమస్యలు విన్నవించారు వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి అనే విషయాలు చర్చలో విచారించటం జరిగింది. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నీ గెలిపించుకుంటేనే సమస్య ఏదైనప్పటికి పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ధన్ సాగర్ రెడ్డి, విజయ్ గౌడ్, రెడ్డప్ప రెడ్డి, రవీందర్ జ్ఞానేశ్వర్, దేవదాస్, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 22 (మనం న్యూస్)

# ఆర్‌కే పురం డివిజన్‌లో సబితమ్మ రోడ్ షోకు అపూర్వ స్పందన

- బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తప్పక గెలిపిస్తామని నినదించారు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన యువత, మహిళలు, ప్రజలు సబితా ఇంద్రారెడ్డికి అండగా బ్రహ్మరథం
- పలు కాలనిలకు చెందిన వివిధ పార్టీల నేతలు బిఆర్ఎస్‌లో చేరికలు





**మహేశ్వరం, నవంబర్ 22 మనం న్యూస్ :** ఆర్ కే పురం డివిజన్ అలకాపురి కాలని వాసుల ఆత్మీయ సమ్మేళనంలో, మార్గదర్శి కాలనీ రోడ్ నెంబర్ 3 లో జరిగిన రోడ్ షో, కార్నర్ మీటింగ్లో,గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4/అ ఖిలా మైసమ్మ దేవాలయం వెనుక జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో,ఎన్టీఆర్ నగర్‌లోని తెలంగాణ ఫంక్షన్ హాల్ జరిగిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనలలో ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,మంత్రి సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి, బిఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ.... తెలిపారు.ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇప్పటికే అమలవుతున్న కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు సమాజంలో అనేక మార్పులకు కారణం అయ్యాయన్నారు.దేశంలోనే మొదటి సారి రైతు బంధు,రైతు భీమా పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగగా మార్చారన్నారు.ఇవేవీ ఎన్నికల వాగ్దానాలు కావాని అందరి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు అన్నారు.వీటిని మరల అధికారంలోకి వస్తే రైతు బంధు 16 వేల వరకు పెంచుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని సబితా ఇంద్రారెడ్డి గారు గుర్తు చేసారు.ఇన్నాళ్లు పాలించిన పార్టీలు ఇవేమీ చేయకున్న నేడు మంచి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయటం సబబు కాదన్నారు.రైతు భీమా స్ఫూర్తితో బతుకుకు ఆర్థిక భరోసా కలిపిస్తూ 93 లక్షల మందికి 5 లక్షల భీమా సౌకర్యం, మరియు పేద మహిళలకు 3 వేలు ఆర్థిక సహాయం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి అనేక పథకాలకు హామీ ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది అంటే అది కేసీఆర్ కేటీఆర్ వల్లే సాధ్యమైందని మంత్రి సబితమ్మ అన్నారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు గెలిస్తేనే ప్రజా పాలన వస్తుందని ,నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తా మని, రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గములో ఆసరా పెన్షన్లు 576 కోట్లు, కళ్యాణా లక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎల్ బి నగర్ ప్రాంతం తెలంగాణ రాకముందు ఎట్లా ఉండేనో ఇప్పుడు ఎలా మారిందో చూడాలన్నారు. హైదరాబాద్ మహనగరాన్ని విశ్వనగరంగా మారుస్తున్నట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్, నియోజక వర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, 10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గములో 280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.పురాతన దేవాలయాల అభివృద్ధికి 10 కోట్లు,450 కోట్లతో రోడ్ల అభివృద్ధి, పంచాయతి రాజ్ శాఖ ద్వారా 284 కోట్లు,దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 160 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా ,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్ ,స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.








అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్ చేతుల మీదుగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ హైదరబాద్‌లో రాష్ట్ర కార్యాలయంలో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి నియామక పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గంజి రాజమౌళి గుప్తాకి అడ్వైజర్ కమిటీ చైర్మన్గా నియామక పత్రం అందజేయడం జరిగినది. ఈ పదవి 2023 నుండి 2026 వరకు వర్తిస్తున్నది ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజమౌళి గుప్త మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యలు అందర్నీ ఏకం చేయాలని వాణిజ్యపరంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అందరి పేధ వైశ్యులని ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పరు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ , ఐవిఎఫ్ రాష్ట్ర అడ్వైజర్ ముత్యాల సత్తయ్య, మరియు ఉడుత పురుషోత్తం, రొంపల్లి సంతోష్ పాల్గొన్నారు.

– ఎల్‌బి నగర్, నవంబర్ 22, మనం న్యూస్